
# బ్లాకీ - జాకీ - లక్కీ



## సారిక

భగవాన్‌కి నల్ల కుక్కలంటే చాలా ప్రియం. పాలిన్ వోయీ అనే అమెరికన్ ఇక్కడ వుం ప్పుడు ఒక చిన్న నల్లకుక్క పిల్లని భగవా వోయీకి యిచ్చారట పెంచమని. భగవా దేహం చాలించిన తరువాత ఆవిడ తనదేశా వెళ్ళిపోతూ, ఆ కుక్కని మీరు తీసుకుంటా అని మమ్మల్ని అడిగింది. మాదగ్గిర "ఇప్పటి రెండు కుక్కలున్నాయి. అవి దీనితో పోట్లా తాయి మాకు వద్దు" అన్నాం. ఆవిడ కుక్కని వదిలిపెట్టి వాళ్ళ దేశానికి వె పోయింది. ఇంతలో బొంబేనించి రోడావచ్చిం ఆ కుక్క రోడా దగ్గిర చేరింది. రోడా దాని చాలాబాగా చూసుకునేది. దానికి పాలు అన్న తప్ప ఇంకేమీ పెట్టేదికాదు.

ను బొంబేకి వెళ్ళిపోయేటప్పుడు ఆకుక్క తన నౌకర్లకి జాగ్రత్తగా అప్పగించి వెళ్ళిం దాని పేరే బ్లాకీ.

అది మెల్లిగా భజన సమయానికి భజనకి వచ్చేవాళ్ళతో కలసి వచ్చేది. భజనలో అదికూడా మెదలకండా కూచునేది. మా కుక్కలకి రాగి అంబలితప్ప ఇంకేంపోసేవాళ్ళంకాదు. వాటితో పాటు అది కూడా ఆ అంబలితాగి భజనలో కూచుని వుండేది. భజన అయిపోగానే వెళ్ళిపో యేది. ఆ రోజుల్లో రాత్రి పది, లేక పన్నెండు దాకా భజన జరిగేది. ఒక్కొక్కప్పుడు, బ్లాకీ భజన అయిపోయేవరకు వుండి వెళ్ళిపోయేది.

ఇంతలో రోడా బొంబేనించి తిరిగివచ్చి నప్పుడు రోడా నౌకర్లు చెప్పినట్టున్నారు. రాత్రుళ్ళు బ్లాకీ అక్కడవుండటంలేదని. రోడా వచ్చి నన్నడిగింది. "ఏమిటి మాకుక్క రాత్రిళ్ళు మీ ఇంట్లో ఉంటోందట మా ఇల్లు వదిలి. రాత్రిళ్ళు కాపలా కాయని కుక్క నాకెందుకు మీ కే ఉంచుకోండి" అని. "అది కాపలాకి కావ టంలేదు. భజనకి వస్తోంది భజన అయిపోగానే వెళ్ళిపోతోంది." అన్నాను. "మరి మీరు తాగ టానికి ఏమీ ఇవ్వకండి." అంది. "మేము ఇచ్చేది ఏమిటి ? మా కుక్కలు అంబలి తాగుతోంటే అదీ తాగుతోంది. మేము ఎట్లా ఆపగలం" అన్నాను. "మా ఇంట్లో దానికి రెండుపూటలా పాలుపడుతోంటే మీ ఇంట్లో అది కూళ్ళు తాగుతోందా" అని ఆశ్చర్యపోయింది రోడా.

చివరికి రోడా దాన్ని వెళ్ళగొట్టేట్టుఉంది. బ్లాకి మాత్రం భజనకి రావడం మానలేదు. ఒక రోజు అది భజనకి వస్తోంటే నేను ఎదురుగా వెళ్ళి "బ్లాకీ నువ్వు ఇట్లా భజనకి వస్తోంటే మీఅమ్మ గారికి ఇష్టంలేదు. రాకు." అన్నాను తెలుగులో. దానికి గుజరాతీ, ఇంగ్లీషు భాషలుతప్ప తెలుగు తెలియదు. భాషరాకపోతే మనుషులకి అర్థం కాదుగాని ఏ భాషానాని మృగాలకి ఏభాషలో మాట్లాడినా అర్థం అవుతుంది లోపలికి వస్తున్న దల్లా అక్కడే ఆగిపోయి తలెత్తి నాకళ్ళల్లోకి

కొంతసేపు నిదానంగాచూసి వెనక్కితిరిగివెళ్ళిపోయింది బ్లాకీ. ఆ తరవాత మళ్ళీ మాఇంటికి భజనకి రాలేదు బ్లాకీ.

మేమంతా భజనలో కూచుని ఉండగా ఒక రోజు రాత్రి ఎప్పటిమల్లే నే బ్లాకీ (కుక్క) మా... కూచుని ఉంది. ఇంతలో లోపలికి ఇంకో కుక్క వచ్చింది, బ్లాకీయే మళ్ళీ వచ్చిందేమో అన్నంతగా ఉంది. రెంటినీ విడివిడిగా పోల్చుకోలేనంతగా ఒక్కటే పోలిక. కానీ వాడు మగవాడు వాడే జాకీ. వాడు అంతసేపూ ఒకటే ఏడుపు కుయ్యో కుయ్యో అని. తెలుగు మాట్లాడితే ఏడుస్తాడు. అరవంమాట్లాడితే వూరుకుంటాడు. ఏ పల్లెటూరినించో కుక్క దోవతప్పిపోయి వచ్చింది, వాళ్ళ వాళ్ళు వెతుక్కుంటూ వచ్చి తీసుకుపోతారనుకున్నాం. కానిఎవరూ రాలేదు. వాడూ పోలేదు. వాడికి త్వరలోనే తెలుగు బాగా అర్థమవటం మొదలుపెట్టింది.

వాడు తెలుగువాళ్లు ఎవరు వచ్చినా సరే ఆప్యాయంగా పలకరించేవాడు ఎదురుగుండా పోయి. అరవవాళ్లు వస్తే భౌమని అరిచేవాడు. ఆవులు ఇంటికివచ్చే టైముకి వాడు గేటుదగ్గర నించుని ఏదైనా వెనకపడితే వాటి దగ్గరికివెళ్ళి అన్నిటినీ ఇంటికి తీసుకొచ్చేవాడు. ఏ దూడ అన్నా తప్పించుకుని గడ్డి మోపులోంచి గడ్డి తింటూంటే వాటి పగ్గం పట్టుకుని తీసుకొచ్చి షెడ్డులో వదిలిపెట్టేవాడు. రోడ్డుమీద ఏ ఆవులు పోతున్నా బస్సులు వస్తూంటే అవి వాటికింద పడిపోకుండా పగ్గం పట్టుకుని రోడ్డు పక్కకి లాక్కువెళ్ళేవాడు. పగలల్లా నా గదిలో నేను ధ్యానం చేస్తోంటే అక్కడే పడుకునేవాడు. ఒక వేళ నాగదిలో వీలులేపోతే భగవాన్ పటం వున్న బల్లదగ్గిరపడుకునేవాడు. సరిగ్గా ఆ టైంకి నాన్నకూడా ఆ గదిలోనే పడుకుని వుండేవాడు. వీడు వూరికేఉండచ్చా ఏదయినా అలికిడి అవగానే భవ్ మనేవాడు. ఇంక నాన్న వాడ్ని కసురుకునేవాడు ఎందుకట్లా అరుస్తావని. వాడు భగవాన్ బల్లకింద పడుకోగానే వాడికి సమాధి స్థితి వచ్చేసేది. వాడ్ని భోజనానికిపిలిస్తే ఎంతసేపటికోగాని వాడికి తెలివివచ్చేది కాదు. తెలివి వచ్చినా కాళ్లు స్వాధీనమయ్యేవి కాదు. అందుకని కాళ్ళు ముడుచుకుని పొట్ట మీద చాలా కష్టంగా పాక్కుంటూ వెళ్ళిపోయేవాడు. వాడికి టీ అంటే చాలా ఇష్టం. మధ్యాహ్నం టీ పోసేవాళ్లు వాడికి. వాడు నెమళ్ళని తరుముతూ ఉండేవాడు. ఎంతకొప్పడినా వినిపించుకునేవాడు కాదు. పక పక 'నీకు టీ పొయ్యం రోయ్' అనగానే వెంటనే తన మూకుడు దగ్గరికి పరుగెత్తి వచ్చి పక పక వంక చూసేవాడు, వాడు నెమళ్ళని తరమటంలేదగా, నాకు టీ పొయ్యండి అన్నట్టు.

ఏ కుక్కలో చూడని ఒక ప్రత్యేకత ఉంది వాడిలో. అదేమిటంటే ఎగురుతున్న పిట్టని పట్టేసేవాడు. పిల్లులకి కూడా సాధ్యంకాని పని అది. అది ఎగురుతూ ఉండగా వాడుకూడా ఒక గజం ఎత్తు ఎగిరి పిట్టని పట్టేసేవాడు. ఇంట్లో పిల్లులన్నీ అహింసావాదులు. వీడు మాత్రం హింసా పరుడు. ఎంత చెప్పినాకూడా వినేవాడు కాదు. రాత్రి అరుస్తాడని వాడ్ని పక్కనున్న గెస్టుహౌసుకి పంపించేవారు. అక్కడ బసవరాజుగారు వీణ్ని ఇనప్పెట్టెకి కట్టేసేవారు. వాడికి అక్కడికి పోవడం ఏ మాత్రం ఇష్టం ఉండేది కాదు. భజనలో కూచున్నవాడు కాస్తా చివరి భజన ఐ, ఇంక హారతి ఇస్తారనగా మాయమయేవాడు. వాడు కారు నలుపు. అందుకని వాడు ఆ చీకట్లోకి పోతే ఎవరు కనుక్కోగలరు? ఏ మల్లె పొదలోనో వెనక గదిలో ఏ పెట్టెల వెనకో నక్కేవాడు. కానీ నర్తకీ, పకపక ఒక కిటుకు కనిపెట్టేరు. వాడు బలే బాగా ఎలకల్ని పట్టేవాడు. వాళ్ళు సాధారణంగా ఎలకని చూడగావే తలుపు మీద కొట్టి "జాక్కో జాక్కో" అని వాళ్ళట్లా పిలవగానే వాడెక్కడున్నా పరుగెత్తుకొని వచ్చేవాడు. అందుకని వాళ్ళు తలుపుమీద కొట్టి "జాక్కో జాక్కో" అని పిలవగానే వాడు ఎలక అనుకొని దాక్కున్న చోటు నించి ఒక్క పరుగున వచ్చేవాడు. అప్పుడు వాళ్లు వాడ్ని పట్టుమని బసవరాజుగారికి అప్ప చెప్పేవారు. నర్తకి, పక పక. రోజూ రాత్రి ఈ సంగతి జరిగినా వాళ్లు తలుపు మీద కొట్టగానే రాకుండా ఉండేవాడు కాదు.

పల్లాకుత్తులో లక్కీ అనే కుక్కగాడు ఉండే


అన్ని రకముల బ్లాకులకు

**శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్**

మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట,

విజయవాడ - 2

ఫోన్ : 77869

వాడు. వాడు చాలా ముద్దుగా మా దగ్గిర పెరిగేవాడు. జాకీ వచ్చిన తరువాత ఆ రెంటికీ చాలా స్నేహం అయింది. రెండూ కలిసి ఎన్ని ఆటలు ఆడుకునేవో. జాకీ ఏమన్నా కుళ్ళిన అవి తింటూ ఉంటే లక్కీ 'ఒరేయి తినవద్దురా' అన్నట్టు గోలపెట్టేవాడు. వాణ్ని చూసి వాడి నోట్లోంచి లాగేయాలని చూసేవాడు. కానీ జాకీ అది పట్టుకుని పరుగెత్తేవాడు. లక్కీ ఎంత గోల పెట్టినా దాన్ని వదిలేవాడు కాదు. జాకీ మాతో షికార్లకి వచ్చేవాడు. సింహాతీర్థం మండపంలో ఒక్క కుక్క ఉండేది. దాన్ని చూస్తే వీడికి భయం. ఆ మండపం దగ్గిరకి చేరుకుంటూ ఉండగానే మా కాళ్ళ మధ్యకి వచ్చి ఇరికేవాడు ఆ కుక్క ఎక్కడ వచ్చి తనను కరుస్తుందో అని. ఒకరోజు లక్కీ కూడా మాతో షికారు వచ్చాడు. మండపం దగ్గిర అవుతుండగానే జాకీ మా మధ్య నక్కాడు. మండపం కుక్క భౌయ్ మంటోంది. మాతో నడుస్తున్న లక్కీ ఆ కుక్క ముందుకు వెళ్ళి ఎదురుగా నుంచుని దాని కళ్ళల్లోకి చూశాడు. అది వెనక్కి తగ్గి వెళ్ళిపోయింది. ఆ రోజు తప్ప మళ్ళీ మాతో షికారుకు రాలేదు. మళ్ళీ మర్నాడు మాతో జాకీ షికారుకి వచ్చినప్పుడు ఆ మండపం కుక్క జాకీని చూసి మెదలకుండా లోపలికి వెళ్ళిపోయింది ఏమీ అనకుండా. ఆరోజునించి ఆ కుక్క జాకీ మీద అరవడం మానేసింది.

ఇంతలో జాకీని వెతుక్కుంటూ ఓ పల్లెటూరి ముసలమ్మా ముసలమ్మ మనవలూ వచ్చారు. ఆ ముసలమ్మ ఏడుస్తోంది. "ఎన్ని నెలలైపోయిందమ్మా మా కుక్క వెళ్ళిపోయి. ఎక్కడ వెతికినా దొరకలేదు. ఎవరో మీ దగ్గర ఉందని చెప్పారు. వచ్చాము" అంది. జాకీ వరండాలో దర్జాగా జల్లమీద కూచుని ఉన్నాడు.

"అప్పామణీ! నువ్వు ఇక్కడున్నావా! నీకోసం ఎంత వెతికామోరా! ఇంటికి రారా!!" అని ముసలమ్మ వాడ్ని ముద్దులు పెట్టుకుని బతిమాలింది. వాడు వాళ్ళని చూసి తోకనాడించలేదు. వాళ్ళెవరో తెలియనట్టే కూచున్నాడు. ఆ ముసలమ్మ చివరికి "పోనీలెండి వీడు ఇక్కడే బాగున్నాడు. ఇక్కడే ఉండనీయండి." అని వెళ్ళిపోయింది.

ఇంతలో కోనారుకి మాతో విరోధం వచ్చింది, మా ఇంటికి రావడం మానేశాడు. కోనారుతోబాటు లక్కీ కూడా రావటం మానేశాడు. ఒకవేళ మా ఇంటిముందునించి వెళ్ళాల్సివచ్చినా మేము ఎవరో తెలియనట్టు మొహం అటుపెట్టుకుని వెళ్ళిపోయేవాడు. జాకీ పరుగెత్తుకుంటూ వెళ్ళి లక్కీని ఆప్యాయంగా పలకరిస్తే భౌంయ్యిమని మొరిగి కరిచేవాడు. జాకీ లక్కీ కరిచినందుకు కాదు. వాడి ప్రవర్తనకి బాధపడి కుయ్యోయ్యమని ఏడ్చేవాడు గుండెబద్దలయినట్టు. రోజూ లక్కీ మా ఇంటిముందునించి వెళ్ళడం, జాకీ వాడి దగ్గిరికి ఆప్యాయతతో పరుగెత్తుకుని వెళ్ళడం, లక్కీ జాకీని భౌయ్యిమని కరవడం, జాకీ శోకాలు పెట్టడం జరుగుతూ ఉండేది. కొన్నాళ్ళకి జాకీ గుండెగాయం నయమైంది. ఇంక లక్కీ రాంగానే వీడు వెళ్ళి కరిచేవాడు లక్కీని. రెండూ కలిసి కరుచుకునేవి. ఇంక నేను దగ్గిరుండి జాకీకి శాంతం బోధించేదాన్ని "చూడూ: నువ్వు ఆశ్రమంలో వున్నావు. వాడు విరోధించాడని నువ్వు వాడితో విరోధించమేమిటి, నువ్వు పోట్లాడకూడదు. శాంతం నేర్చుకోవాలి" అని చెప్పేదాన్ని. ఒకవేళ కోపం పట్టలేక లక్కీ మీదికి వెళ్ళినా నేను చెప్పంగానే వెనక్కి వచ్చేవాడు జాకీ. ఇట్లా కొన్నాళ్ళు జరిగింది. మళ్ళీ కోనారు మాతో స్నేహమైనాడు. లక్కీ ఏమీ ఎరగనట్టు ఇంటికి వచ్చి జాకీతో స్నేహం చేసుకున్నాడు, ఎప్పటి మల్లేనే జాకీతో ఆటలు మొదలుపెట్టాడు. ఎంత సంతోషమో జాకీకి వాడు మళ్ళీ స్నేహమైనాడని.

విజయదశమినాడు మేమందరం ఆశ్రమానికి బయలుదేరుదామని ఇంట్లోంచి బయటికి వచ్చేశాం. ఇంతలోనే పకపక ఏడుస్తో ఇంట్లోకి వచ్చింది. వెనక డాలీ ఏడుస్తూ వస్తోంది. జాకీ బస్సుకింద పడిపోయినాడు. ఆ తరువాత తెలిసింది. బస్సు వస్తోండగా పల్లాకుత్తువైపునించి ఒక గేదె వస్తోంది, ఆ బస్సుకి అడ్డం రాకుండా పక్కకి లాగడానికి జాకీ రోడ్డుకి ఇటువేపునించి అటువేపుకి ఒక్క దూకు దూకాడు. వాడిమీద నించి బస్సుపోయింది. ఎక్కడా ఒక్క గాయం లేదు వంటిమీద. మెడమీదనించి బస్సుపోయింది. అప్పటికప్పుడే రోడ్డుపక్కన గుంటతీశారు వాణ్ని పాతిపెట్టడానికి. ఇంతలో లక్కీ పరుగెత్తుకుంటూ వచ్చాడు! పల్లాకుత్తునించి. జాకీని వాసనచూసి నాకుతూ అక్కడే కూచున్నాడువాడు. సమాధి చేస్తున్నంత సేపూ మేము బోస్‌కాంపౌండ్ వంతెనమీద కూచుని ఉన్నాం. సమాధి పూర్తి అయింతరువాత లక్కీగాడు దబాదబావొచ్చి నా ఎదురుగా కూచున్నాడు. సానుభూతితో నన్ను ఓదారుస్తున్నట్టు ఎంతో దయగా చూస్తున్నాడు. అట్లా నావేపు. చూసి చూసి వాడిచెయ్యిని నా ఒళ్ళో పెట్టాడు. వాడి చూపులో అర్థం ఏమిటంటే "పోయినవాడు ఎట్లానో పోయాడు. వాడికి బదులు నేను మీతో ఉంటాను అని." ఆరోజునించి కోనారు ఇల్లువదిలి మా ఇంటికి వచ్చేశాడు లక్కీ.

తరవాత మేము ఇల్లు మారాం. వాడూ మాతోపాటు వచ్చేశాడు. వాడికి భజన అంటే గిట్టదు. మళ్ళీ హారతికలకండ అంటే ఇష్టం. భజన మొదలుపెట్టాగానే కుయ్యోయ్యమని ఏడ్చేవాడు. అందుకని చివర భజన గుర్తు పెట్టుకునేవాడు- మొదటి భజన మొదలుపెట్టగానే కుయ్యోయ్యమని అరుచుకుంటూ డాబామీదికి వెళ్ళిపోయేవాడు. చివర భజన అవుతూండగా మేడమీదనించి కిందకి దిగి వచ్చేవాడు.

వాడు ఇట్లా భజనప్పుడు గోల చేస్తున్నాడని "నువ్విట్లా భజన దగ్గిర గోలచేశావంటే బెంగుళూరునించి కొత్త కుక్కని తెచ్చుకుంటాం" అని బెదిరించేవాళ్ళం. ఆ మాట అనగానే కొన్నాళ్ళు పాపం ఏడవకండా కంట్రోల్ చేసుకునేవాడు తననితను. కానీ కొన్నాళ్ళు తరువాత మళ్ళీ మొదలయేది. అప్పుడు మళ్ళీ బెదిరించేవాళ్ళం.

రుక్మిణీనాథశాస్త్రిగారు జపం చేసుకుంటూన్నప్పుడు ఆయన జపం చేస్తున్నంతసేపు కదలకండా ఆయన ఎదురుగా కూచునేవాడు.

ఒకసారి శబరి అనే ఆవిడ వచ్చింది ఇక్కడికి. ఆవిడ ఒక యోగిని. "ఏం నాయినా దర్జాగా వరండాలో కూచున్నావే" అంది లక్కీనిచూసి-వాడు అమాంతం సిగ్గుతో తల వంచేసుకున్నాడు, అట్లా వాడు తలవంచుకోంగానే ఆమె గ్రహించుకుని రెండు చెంపలు వేసుకుని "అప్పా తప్పు అయిపోచ్చి. నీ నాయి ఇల్లైడా" అంది. ఆ తరువాత వాడు మాదగ్గిరనించి కోనారు దగ్గిరికి వెళ్ళిపోయినాడు మా దగ్గిరకి వేరే కుక్కలు రావడంవల్ల. తరువాత లక్కీ లారికిందపడి చచ్చిపోయినాడని తెలిసింది మాకు....

